మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం | 18 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 7




# దేశ ప్రజల అభిమానాన్ని చూరగొన్న కేసీఆర్

**సూర్యాపేట ఫిబ్రవరి 17 మనం ప్రతినిధిః** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు దేశ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కొనియాడారు. శుక్ర వారం సిఎం కేసిఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....అనితర సాధ్యమైన విజయాలను తనదైన శైలిలో సాధించిన ఘనుడని, అసాధ్యమైన వాటిని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి కేసిఆర్ అని అన్నారు. దేశానికే తలమానికమైన రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకెళుతు ప్రజల మన్ననలు పొందారని అన్నారు. తెలంగాణ తరహా అభివృద్ధి కొరకు దేశ ప్రజలనుండి పుట్టినదే బిఆర్ఎస్(భారతరాష్ట్రసమితి) అని తెలిపారు.





**మొక్కలు నాటి కలెక్టర్, మంత్రి**

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయ అవరణలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావుతో కలిసి మొక్కలను నాటి, నీరు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సిఎం కేసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి హరితహారం ఆయనకు ఎంతో ప్రితి ప్రధాన మైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**అంబులెన్స్, ట్రై సైకిళ్ల పంపిణి**

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టిన రోజుల వేడుకల సందర్భంగా జిల్లా 7లో...

# గంజాయి పట్టివేత

- ఒక నిందితుడు అరెస్ట్
- 284 కె.జి ల గంజాయి స్వాదీనం
- ఒక కారు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం
- జిల్లా యస్‌పి కె.అపూర్వరావు

**నల్లగొండ, ఫిబ్రవరి 17 (మనం ప్రతినిధి) :** ఎస్పీ కె.అపూర్వరావు ఆదేశాల మేరకు పెద్దవూర పోలీసులు విశ్వసనీయ సమాచారంతో తేదీ 16.02.2023 సాయంత్రం 6 గంటల సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మాచర్ల ఆంధ్ర ప్రాంతం నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఒక హుందాయ్ వెర్న నలుపు రంగు కారు నెంబర్ టీఎస్ - 74- ఏవీ- 6800 గల కారు ఆపి తనిఖీ చేయగా అందులో గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గమనించి 142 గంజాయి పాకెట్లను ఒక్కొక్కటి 2 కిలోలు మొత్తం 284 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇతను చెప్పిన వివరాల ప్రకారం.. తన పేరు శక్తితనిగైరాజ (తండ్రి) సేతురాం తమిళనాడు రాష్ట్రం అని నాకు ఆంధ్రా ప్రాంతలోని రాజమండ్రి దగ్గర నర్శిపట్నంకి చెందిన తనకు పరిచయం ఉన్న వీర బాబు మరియు కృష్ణ ల వద్ద నుండి ఒక్కొక్కటి 2 కిలోలు తూకం గల 142 గంజాయి పాకెట్లను తక్కువ దరకు తీసుకొని తమ రాష్ట్రం నందు ఎక్కువ దరకి అమ్మలనే ఉద్దేశంతో కారులో పెట్టుకొని రాజమండ్రి నుంచి తమిళనాడు వెళ్లే క్రమంలో బోలపల్లి టోల్ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ పోలీసులు అడ్డుకునేందుకు



ప్రయత్నించగా, స్లిప్ ఇచ్చి టోల్గేట్ను ఢీకొట్టి టోల్గేట్ను దాటుకుని తన వాహనాన్ని దారి మళ్లించి మాచర్ల మీదుగా నాగార్జునసాగర్లోకి ప్రవేశించాడు. అప్రమత్తమైన నాగార్జున సాగర్ పోలీసులు నాగార్జుననగర్లో అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు 20 నిమిషాల పాటు వెంబడించి 7లో...

# 12వ శతాబ్ధం నుండి పూజలు అందుకుంటున్న పరమేశ్వరుడు

- కాకతీయ కళా సంపద పిల్లలమర్రి ఆలయాలు
- ప్రతి ఏడాది పెరుగుతున్న భక్తుల తాకిడి
- అందమైన కళా శిల్పాలతో దర్శనమిస్తున్న దృశ్యాలు
- నేడు ఘనంగా శివరాత్రి వేడుకలకు దేవాలయం సిద్ధం



**సూర్యాపేట ఫిబ్రవరి 17 మనం ప్రతినిధిః** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాకతీయుల కాలం నాటి కళ సంపదకు నిలువెత్తు నిదర్శనం పిల్లల మర్రి దేవాలయాలు. అప్పటి రాజుల అభిరుచికి తగ్గట్టుగా నల్లని ఏకరాతి శిల్పాలతో ఎంతగానో శ్రమించి దేవాలయాలను నిర్మించారు. భక్తులు కోరిన కోరికలు తీరుతుందనే నమ్మకంతో 12వ శతాబ్దం నుండి ఈ ఆలయాలలో కొలువైన పరమేశ్వరుడు నిత్యం పూజలు అందుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జరిగే శివరాత్ర ఉత్సావాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తుంటారు. 12వ శతాబ్దంలో కాకతీయ రాజుల ఎలుబడిలో ఆమనగల్లులో ప్రాంతానికి బేతిరెడ్డి అనే సామంత రాజు పరిపాలన సాగిస్తుండేవారు. ఒక రోజు ఆ రాజు వేటకు అడవికి వెళ్లినప్పుడు పెద్ద మర్రి వ్రట వృక్షం కింద సేదతీరుతుండగా చెట్టుమీద ఉన్న రామచిలుకలు కొద్ది సేపట్లో పెద్ద గాలి వాన వచ్చి మర్రి చెట్టు కుకటివేళ్లతో కూలిపోయి చెట్టు కింద 7 కొంపెర్ల నిధి దొరుకునని సంబాషించుకున్నియి. అయితే ఆ సంభాషణను విని ఎరుకల వాడు పక్కున నవ్వాడు. ఇదంత గమనిస్తున్న రాజు ఎరుకల ఎందుకు నవ్వావని ప్రశ్నించగా, చెప్పబోతున్న సమయంలో ఈ విషయం ఎవరికి చెప్పవద్దని, ఒకవేళ చెబితే తల పగిలి చస్తామని రామ చిలుకలు ఎగిరిపోయాయి. రాజు ఎరుకల వాడిని గద్దయించి చెప్పకపోతే తల తీస్తానంటు బెరించడంతో, అప్పుడు ఎరుకల వాడు చెప్పిన చెప్పకపోయిన చావు తప్పదని గ్రహించి రాజును తన పేరుమీద గ్రామాన్ని నిర్మించాలని కొరి ఆ పక్షుల సంభాషణను చెప్పాడు. వెంటనే ఆ శాపం నిజమై ఎరుకల వాడు తల పగిలి చనిపోయాడు. ఈ సంఘటనతో రాజు అక్కడి నుండి నిష్క్రమించారు. విరిగిని మర్రి చెట్టు కింద 7 కొంపెర్ల నిధి లభించటంతో, ఆ నిధితో ఈ ఆలయాలను రాజు నిర్మించినట్లు పూరణాలు చెబుతున్నాయి. ఎరుకలవాని పేరుమీద నిర్మించిన ఎరుక వనం యర్కారం, పిల్లలమర్రి గ్రామానికి 8 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న పిల్లల మర్రి క్షేత్రంలో సూక్ష్మాతి సూక్ష్మంలో దేవాలయ ద్వారములపై అందమైన నగీసి పనులు, లతలు, పుష్పములు, వివిధ భంగీమల లో నృత్యం చేస్తున్న కళాకారులు, గాయకులు, 7లో...

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం

## – ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి









**హాలియా, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** నహాలియా పట్టణంలో.....తెలంగాణ జాతిపిత, బంగారు తెలంగాణ నిర్మాత, కారణజన్ముడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా...సీకే యూత్ ఆధ్వర్యంలో.... నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా....నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి హాజరయ్యారు. హాలియా పట్టణంలోని మినీ స్టేడియం నందు....స్థానిక నేతలు,ప్రజా ప్రతినిధులతో కలిసి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సంధర్బంగా.... మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడా మైదానం నుండే ప్రారంభం అవుతుందని అన్నారు.ఏ సమాజం లో అయితే ఏ రాష్ట్రం లో అయితే క్రీడలు వర్ధిల్లుతాయో ఆ రాష్ట్రం సుఖసంతోషలతో, ఆనందంగా ఉన్నట్లు అని తెలిపారు.క్రికెట్ క్రీడా అందరినీ సమన్వయం చేసే అత్బుతమైన క్రీడ అని,విజయాలను మాత్రమే కాకుండా, వేలాది మంది యువకుల్లో ఉత్సహన్ని ,స్ఫూర్తిని , గెలుపునెట్ల ఆస్వాదించాలో,అది క్రీడల్లో అయిన నిజ జీవితంలో అయిన గెలుపునెట్ల గెలుచుకుకోవాలో నేర్పేవే క్రీడలు అని తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో క్రీడల ప్రాధాన్యతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంచలంచలుగా క్రీడాభివృద్ధిని సాధించే లక్ష్యంతో దాదాపు 8వేల గ్రామపంచాయతీలో క్రీడా మైదానాలను అభివృద్ధిపరిచిందని గత తొమ్మిదేళ్ల నుండి కేసీఆర్ గారి ప్రభుత్వము గ్రామీణ క్రీడా రంగానికి మరియు క్రీడాకారుల ప్రోత్సాహానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మల్గిరెడ్డి లింగారెడ్డి,బిఆర్ఎస్ వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కెవి రామారావు,తిరుమలగిరి సాగర్ మండల జడ్పిటిసి సూర్య భాష నాయక్, అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ భగవాన్ నాయక్, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి,పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనుముల మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ రావులచిన బిక్షం యాదవ్,జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబు యాదవ్, శ్రీనాథపురం ఎంపీటీసీ కొండా రమేష్,పులిమామిడి సర్పంచ్ ధర్మారెడ్డి, చింతగూడెం సర్పంచ్ కురాకుల రామయ్య,ముక్కముల సర్పంచ్ గోనె నరేంద్రరావు, నాయుడుపాలెం సర్పంచ్ కిరణ్ నాయక్, కొట్టాల సర్పంచ్, చంద్రకళ వెంకటేశ్వర్లు, అన్నారం సర్పంచ్ నారాయణరెడ్డి, రామడుగు సర్పంచ్ రమణారెడ్డి,వీర్లగడ్డ తండ సర్పంచ్ సంధ్య రాము నాయక్, పంగా వానికుంట తండా సర్పంచ్ దశరథ నాయక్, పాలెం సర్పంచ్ శ్రీనివాస్,పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షులు వర్ర వెంకట్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ అన్నపాక శ్రీనివాస్, అనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, మాజీ సర్పంచ్ రమణ రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్ల మట్టా రెడ్డి, రమావత్ రవికుమార్ నాయక్, హాలియా మున్సిపాలిటీ 9వ వార్డు ఇన్చార్జి మాతాంగి కాశయ్య, అంజాద్ ఖాన్, షేక్ మక్బుల్, జలీల్, కొట్టాల శీను,సీకేత్ నిర్వాహకులు బండి రమేష్,క్రీడాకారులు పాల్గొన్నారు.




## ప్రపంచంలో నెంబర్ వన్ కంపెనీ హీరో కంపెనీ

### – న్యూ సిసి స్కూటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

**మోత్కూరు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం శ్రీ లక్ష్మి మోటార్స్ హీరో షోరూమ్ లో న్యూ స్కూటర్ ఎక్స్ంఎం 110సీసీ స్కూటర్ ని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరో కంపెనీ ప్రపంచంలోనే నెంబర్ 1 అని ఇలాంటి మంచి ఫుచేరు ఫాస్ట్ ఇన్ స్కూటర్ సెగ్మెంట్ కష్టమర్ల కోసం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారుశ్రీ లక్ష్మి మోటార్స్ అధినేత మెట్టు మంగేష్ గణేష్ , మాట్లాడుతూ ఈ వైకిలో అత్యధిక ఫీచర్స్ కార్నర్ బెండిగ్ లైట్స్, డిజిటల్ మీటర్ బ్లూటూత్, ప్రోజక్టర్ లాంప్, ఫ్రంట్ భాగంలో మొబైల్ ఛార్జ్, 9.3 సెకండ్స్ లో 60 కి.మీ. స్పీడ్., ఇలాంటివి మరెన్నో ఫుచర్స్ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి,వైస్ ఛైర్మన్ బి వెంకటయ్య, కౌన్సిలర్లు, పాలక సభ్యులు, హీరో షోరూం యాజమాన్యం,కస్టమర్లు పాల్గన్నారు...

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కేతేపల్లి, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** కేతేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ జన్మదినం సందర్భంగా ఎంపీటీసీ బొజ్జ సుందర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేతేపల్లి సెంటరులో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జటంగి ముత్తమ్మ, ఇందిరమ్మ, యడ్ల సంధ్య ప్రవీణకుమార్, బత్తుల దయాకర్ రెడ్డి, మల్లేష్, బడుగుల నరేందర్, సునీత, పెండ్యాల శ్రీనివాసరావు, కత్తుల వీరు, సంపత్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## రామకృష్ణ పార్ధివ దేహానికి చింతల చంద్రారెడ్డి నివాళి

**హాలియా, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** హాలియా మున్సిపాలిటీ కి చెందిన అనుముల మండల ఎమ్మార్వో ఆఫీస్ లో పనిచేస్తున్న రామకృష్ణ గుండెపోటుతో మరణించారు. వారి పార్ధివ దేహానికి పూలవూలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి. వీరితో పాటు తక్కేలపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజక అధ్యక్షుడు పగడాల నాగరాజ్ యాదవ్, నకిరేకంటి సైదులు మాదిగ, మారం శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తక్కేలపల్లి రవి, కొమ్ము శంకర్, తక్కేలపల్లి మహేష్, పర్షపాక రాము పాల్గొన్నారు.



## మీర్ బాగ్ కాలనీలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు అనీఫ్ ముక్తాదిర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మీర్ బాగ్ కాలనీలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు,పట్టణ ప్రజలు, కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనీఫ్ ముక్తదీర్ బషీర్, ఖయ్యూం బేగ్ , బాబా జయవుద్దీన్, షేక్ అహ్మద్, ఖుస్రొ, ముజీబ్, సిరాజ్, ముస్తఫా, అజహర్, ముదస్సిర్, అబీద్,నదీం తదితరులు పాల్గొన్నారు.

# వంటనూనెల కొరతను అధిగమించేందుకు ఆయిల్‌పామ్ సాగు

## – తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్




**మోత్కూరు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** రాష్ట్రంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహించడానికి సీఎం కేసీఆర్ బడ్జెట్ రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కుమార్ అన్నారు. మోత్కూరు మండలం పాలడుగులో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో పెంచుతున్న ఆయిల్ ఫాం మొక్కల నర్సరీలో సీఎం కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో వంట నూనెల కొరత ఉందని, దానిని అధిగమించడానికి ఆయిల్ ఫాం సాగే ప్రత్యామ్నాయమని గుర్తించిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఆయిల్ ఫాం సాగుపై ప్రత్యేక దృష్టి సారించి సాగు పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమిస్తే 30 ఏళ్ల పాటు రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ప్రపంచంలో ఇండోనేషియా, మలేషియా ఆయిల్ ఫాం ఉత్పత్తిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయని, బయటి దేశాల నుంచి వంట నూనెలను ఎక్కువగా దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని, ఆ పరిస్థితిని అధిగమించేందుకు మన రాష్ట్రంలోనే 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేయాలన్న దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉన్నారనితెలిపారు. వరి, పత్తి లాంటి పంటలే కాకుండా లాభసాటిగా ఉండే ప్రత్యామ్నాయ పంటలు పండించాలని, కోతుల బెడద, ఇతర ఇబ్బందులతో వేరే పంటలు వేసే అవకాశం లేనందున ఆ ఇబ్బందులేవీ లేని ఆయిల్ ఫాం సాగు వైపు రైతులు దృష్టి సారించాలని, ఈ రంగంలో ముందు వచ్చి వారికే మంచి లాభాలు ఉంటాయన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్కు బునాదిగాని కాల్వను



అనుసంధానం చేసి మోత్కూరు ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకవస్తానని, అందుకు సంబంధించిన పనులు త్వరితగతిన జరుగుతున్నా యన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఆరు మండలాలకు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలు పుష్కలంగా అందుతున్నాయని, కొన్నేండ్లుగా నిండని చెరువులు సైతం నేడు మత్తడి దుంకుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఆయిల్ ఫాం సాగును 25 వేల ఎకరాలకు పెంచితే నియోజకవర్గంలోనే ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సీఎం కేసీఆర్ మాట్లాడి భూమి ఇప్పించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాలడుగు నర్సరీలో ఆయిల్ ఫెడ్ ద్వారా 60 ఎకరాల్లో 3 లక్షల ఆయిల్ ఫాం మొక్కలను పెంచుతున్నామని తెలిపారు. ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి భారం పడకుండా రైతు మొక్కకు రూ.20 చెల్లిస్తే ప్రభుత్వం ఆయిల్ ఫెడ్ సంస్థకు రూ.193 చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం లక్షా 20 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగయ్యిందని, 20 లక్షల ఎకరాలకు పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం, ఆయిల్ ఫెడ్ కృషి చేస్తుందన్నారు. ఆయిల్ ఫాం పంట (గెలలు)ను రైతులు ఫ్యాక్టరీకి తరలించేందుకు అయ్యే రవాణా ఖర్చులను సైతం సంస్థనే చెల్లిస్తుందని చెప్పారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కేక్ కట్ చేశారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో యాదాద్రి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్ రెడ్డి, ఉద్యానవన, హార్టీకల్చర్ జిల్లా అధికారి అన్నపూర్ణ, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, ఎంపీపీలు రచ్చ కల్పనలక్ష్మి నర్సింహారెడ్డి, దర్శనాల అంజయ్య, జడ్పీటీసీలు గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, శ్రీరాముల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు కంచర్ల అశోక్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండా సోంమల్లు, తీపిరెడ్డి మేఘూరెడ్డి, జిల్లా సభ్యులు మంచె పద్మ, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సర్పంచులు మరిపెల్లి యాదయ్య, ఎలుగు శోభసోమయ్య, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, కోఆప్షన్ మెంబర్ సాజిద్ పాషా, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఏడీఏ వెంకటేశ్వర్ రావు, ఏవో స్వప్న పాల్గొన్నారు.



## రాచమల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బీబీనగర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డిలు హాజరై కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, నాయకులు నారగోని మహేష్ గౌడ్, కొంతం లింగయ్య గౌడ్, మన్నె బాల్రాజు, అక్బర్, ఆల్వ మోహన్ రెడ్డి, సోం రమేష్, తంతరపల్లి అంజయ్య, దస్తగిరి, సంకూరి నాగరాజు, కాసుల సత్యనారాయణ గౌడ్, మంగ అశోక్, పల్ల శ్రీనివాస్ రెడ్డి, చీర ఐలయ్య, కొంతం భాస్కర్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖాజా నసీరుద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాలు



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి17(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలో ఖాజా నసీరుద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాలలో భాగంగా గంధం ఊరేగింపులో జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని గంధం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఉపసర్పంచ్ శనగారపు సుశీల సత్తయ్య, కోటమర్తి శ్రీరాములు, నాగరాజు, వెంకన్న, ముజవర్ మధార్, దస్తగిరి, రఫి, జానీ, లింగస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**బీబీనగర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69 వ పుట్టినరోజు వేడుకలు గురువారం కొండమడుగు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి, మొక్కలను నాటారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు పండ్లు, బిస్కెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు బండమిది జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శివగళ్ళ ఇస్తారి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య , మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా ఉపాధ్యక్షుడు మున్న, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు జల్లి అంజయ్య, కడెం జంగయ్య, మండల నాయకులు శ్యామల లక్ష్మారెడ్డి , ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడుములుగురం పాడు, ఆరుముల్ల జహంగీర్, రమేసింఘ్, ఉద్యమ నాయకుడు ఏర్పుల ముత్యాలు, వార్డు సభ్యులు మంద నాగేంద్రబాబు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**బీబీనగర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో గల శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డిని కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ మంచాల రవికుమార్, దేవాలయ చైర్మన్ దండేబోయిన స్వామి యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు పంజాల బాల్రాజు గౌడ్, మంచాల నరహరి, పంజాల విజయ్ కుమార్ గౌడ్, తాళ్ళ జంగయ్య గౌడ్, అల్వాల దుర్గయ్య గౌడ్,మంచాల వెంకటస్వామి, తాళ్ళ



రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ధ్వజస్తంభ ఏర్పాటుకు రూ. 3 లక్షల 50 వేలు విరాళం

## అందజేసిన జడ్పీటీసీ ప్రణీతాపింగల్ రెడ్డి దంపతులు

**బీబీనగర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** మండలంలోని గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమామహేశ్వర ప్రసన్నంజనేయ స్వామి ఆలయానికి ఏకశిలా ధ్వజస్తంభ ఏర్పాటుకు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో రూ. 3 లక్షల 50 వేల అందజేశారు. ఇందులో భాగంగా గురువారం నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేణుక నరోత్తంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వనం వెంకటేశం, బోయపల్లి నర్సింహ రెడ్డి, జాన సత్యనారాయణ, ముష్కె జైపాల్ రెడ్డి, రాగీరు లక్ష్మీదేవిశంకర్ గౌడ్, భాషబోయిన బాలప్రసాద్, వనం శేఖర్ గౌడ్, ఈసారపు బాల్ రాజు గౌడ్, బింగి శ్రీనివాస్, బింగి ప్రశాంతిమహిపాల్, బద్దం నర్సిరెడ్డి, బోయపల్లి రజితారాజశేఖర్ రెడ్డి, గడ్డం ఇందిరా దయాకర్ రెడ్డి, అంకర్ల అశోక్, తొర్రి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కళాజాత కళాకారులు పండ్లు పంపిణి

**నాగారం, ఫిబ్రవరి17(మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కళాజాత కళాకారుల బృందం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కళాజాత టీం లీడర్ వేముల నరేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వందేళ్ల అయురారోగ్యాలతో జీవించాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఈర్ల సైదులు, గంట బిక్షపతి , మాగి శంకర్, నిర్మల డప్పు సుధాకర్, రాధా, నెమ్మది స్రవంతి, వేముల ప్రశాంత్ పాల్గొన్నారు.



# మార్కెట్ చైర్మన్ పదవీ కాలం 6 నెలలు పొడిగింపు

## – మరో 6 నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ



**మోత్కూరు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇదివరకే పొడిగించిన 6 నెలల పదవీకాలం ఈనెల 15తో ముగియడంతో ప్రభుత్వం రెండోసారి మరో 6 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర వ్యవసాయ, కార్పొరేషన్, మార్కెటింగ్ శాఖ (ఏపీసీ) సెక్రటరీ ఎం.రఘునందనావు ఈనెల 16న (జీవో ఆర్టీ నెం.81) ఉత్తర్వులు జారీ చేశారు. 2021 ఆగస్టు 16న మోత్కూరు మార్కెట్ కమిటీని నియమించగా 2022 ఆగస్టు 15తో పాలకవర్గం ఏడాది పదవీకాలం ముగిసింది. దీంతో మరో ఆరు నెలలు పొడిగిస్తూ అవకాశం కల్పించడంతో ఈనెల 15తో పొడిగించిన పదవీకాలం ముగియగా ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కృషితో రెండోసారి మరో ఆరు నెలలు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మార్కెట్ చైర్మన్ (ఓసీ జనరల్ రిజర్వ్) కొణతం యాకూబ్ రెడ్డి, వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, డైరెక్టర్లు పబ్బు జయమ్మ, కంచర్ల చలపతిరెడ్డి, వంగరి మల్లయ్య, గడ్డం దశరథ, కొంగరి మల్లయ్య, సోలిపురం లక్ష్మారెడ్డి, వ్యాపారుల నుంచి సోమనర్సయ్య, సోమ వెంకటేశ్వర్లు కొనసాగనున్నారు. తమ పదవీకాలం పొడిగించేందుకు కృషి చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు మార్కెట్ చైర్మన్ యాకూబ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, ఆర్థికాభివృద్దే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, నిరంతరం రైతుల వెంటే ఉండి పని చేస్తామన్నారు.

# హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రలో పాల్గొన్న సునీతరావు



**నల్లగొండ, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లాలో మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ మరియు హథ్ సే హథ్ జోడో పాదయాత్ర కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు పాల్గొనడం జరిగింది. నల్గొండ జిల్లా అధ్యక్షురాలు మాధవి అధ్యక్షతన జరిగిన మీటింగ్ కు స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. సునీత రావు మాట్లాడుతూ మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దిగ్విజయంగా కొనసాగింది. ఈ యాత్రకు కొనసాగింపుగా ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు ఫిబ్రవరి, మార్చి నెలల్లో హథ్ సే హథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించ వలసిందిగా ఆదేశాలు జారీ చేయబడినవి.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దేశవ్యాప్తంగా గడప గడపకు రాహుల్ గాంధీ సందేశం మరియు కేంద్రం లో బీజేపీ, రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను తీసుకపోవాల్సిందిగా ఏఐసీసీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ భాగ్య. మన్మధ . సుజాత. స్వరాజు లక్ష్మి బుజ్జిభాయ్ పద్మ. సుజాత నారాయణమ్మ జిల్లా కమిటీ మెంబర్స్. బ్లాక్ ప్రెసిడెంట్లు. మండల కమిటీ మెంబర్స్. పట్టణ కమిటీ మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన దేవాయాలలు

**చింతపల్లి ఫిబ్రవరి 17(మనం న్యూస్):** మహాశివ రాత్రిని పురస్కరించుకొని చింతపల్లి మండలంలోని శివాయాలునిర్వహకులు శుక్రవారం ముస్తాబు చేశారు. ప్రధానంగా వెంకటేశ్వరనగర్(మాల్) శ్రీశివ భక్త మర్కాండేశ్వర, శ్రీరామలింగేశ్వర స్వామి దేవలయాలను అత్యంత వైభవంగా ముస్తాబు చేశారు. ఆలయంలో గణపతి పూజ, స్వస్తిపుణ్యావాచనం, శివునికి పంచమృతాభిషేకం, సాయింత్రం 7 గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 17 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు కూడళ్ల వద్ద పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పూల సెంటర్‌లో వ్యాపారస్తులు, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు వార్డు ఇంచార్జ్‌లు ఘనంగా శుక్రవారం వేడుకలను నిర్వహించారు.

బిర్ఎస్ నాయకుల అన్నదాన కార్యక్రమం

సూర్యాపేట మండల పరిధిలోని తాళ్లకాంపాడు రోడ్డు సమీపంలో ఉన్న అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుక్రవారం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, శ్రీ కృష్ణ యాదవ్ ట్రస్టు చైర్మన్ వూర రాంమూర్తి యాదవ్, మున్సిపాల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ ఉప్పల లలితఆనంద్, నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి, జీవన్‌రెడ్డి, గ్రంథాలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కెక్కిరేణి నాగయ్య, మద్ది శ్రీనివాస్, ఎ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**మెయిన్ రోడ్డు వ్యాపారుల ఆధ్వర్యంలో..**

పట్టణంలోని మెయిన్ రోడ్డు వ్యాపారుల ఆధ్వర్యంలో శుక్రవారం 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, జిల్లా బిఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్‌లు ఘనంగా సిఎం కేసిఆర్ 70వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి సిఎం కేసిఆర్‌కు



శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు నవీన్, రఘు, మోహన్, రోహిత్, ప్రశాంత్, కళ్యాణి, కుక్కడపు సాలయ్య, బిక్షం, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటిన చైర్ పర్సన్...**

సిఎం కేసిఆర్ జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పట్టణంలోని పిల్లల మర్రి డొంక రోడ్డు కెవిఎస్ హోమ్స్ వెంచర్ నందు ట్రీ పార్క్(పట్టణ ప్రకృతి) లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి రామాంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు బచ్చలకూరి శ్రీను, చింతలపాటి భరత్, వెంపటి సురేష్, మున్సిపల్ డిఈ



సత్యారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మకట్‌లాల్, చారి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక క్వారీ వద్ద గ్రామస్థుల ధర్నా

### అనుమతులు ఒక చోట తవ్వకాలు మరొక చోట

### అడ్డు అదుపు లేకుండా ఇసుక రవాణా– ఇసుక క్వారీని వెంటనే రద్దు చేయాలి









**నాగారం, ఫిబ్రవరి17(మనం న్యూస్):** మండల పరిధిలోని బిక్కేరు వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలను శుక్రవారం గ్రామస్థులు అడ్డుకొని ధర్నాను చేపట్టారు. ఇసుక క్వారీని వెంటనే రద్దు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అడ్డగూడూరు మండలం లక్ష్మిదేవి కాల్వ నుంచి అనుమతులు తీసుకొని నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి వందల కొద్ది లారీలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్నారు. ఈసందర్బంగా విలేకరుల సమక్షంలో గ్రామస్థులు మాట్లాడుతూ ఏలాంటి అనుమతులు లేకుండానే బిక్కరు వాగు నుంచి అక్రమ ఇసక రవాణా చేస్తున్నారని తద్వారా భూగర్బజలాలు అడుగంటి తమ పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని వాపోయారు. ఇసుక వ్యాపారీ ఇచ్చే డబ్బుపై మక్కువతో కొంత మంది అధికారులు, నాయకులు వంత పాడుతున్నారని ఇదే అదునుగా ఇసుక వ్యాపారి రాత్రి పగలు అని తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని, నిత్యం వచ్చి పోయే ఇసుక లారీల వలన గ్రామస్తులు ఆరోడ్డుపైన ప్రయాణించడానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వే బిల్లులు లేకుండా జీరో దందాతో 50టన్నుల నుంచి 60 టన్నుల అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీల వలన రోడ్డు బీటలు బారి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని లారీల రవాణా వలన గ్రామంలో శుభకార్యాలు జరుపుకునే పరిస్థితి లేకుండా పోయిందని బంధువులు ఊళ్లోకి రావాలంటే జంకుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పేరబోయిన పెద్ద ఉప్పలయ్య, అవిలయ్య, కంచుగట్ల లింగయ్య, అనిల్, మహేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి17(మనం న్యూస్):** బీఆర్ఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌లు కేక్‌కట్ చేశారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఎర్రనర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు**

అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల వెలుగు సిఎం కేసిఆర్: ఎమ్మెల్యే గాదరి




**తిరుమలగిరి ఫిబ్రవరి 17 మనం న్యూస్:** నిరుపేదల కంటివెలుగు బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు అని స్థానిక గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేసిఆర్ 70వ పుట్టిన రోజు సందర్బంగా భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.... తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడి సాధించిన వీరుడని, అదే తరహాలో రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు అన్ని వర్గాల ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ వంటి పథకాలు దేశానికే ఆదర్శమని కొనయాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రావు, ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని ప్రవంతిసతీష్, జడ్పీటిసి దూపాటి అంజలి, నాయకులు పాలెపు చంద్ర శేఖర్, తెడ్డు బాస్కర్, కందుకూరి లక్ష్మయ్య, రాములు, సందీప్, శంకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం శిబిరం ఏర్పాటు



**నడిగూడెం ఫిబ్రవరి 17 మనం న్యూస్:** యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా మోసిన్ మీర్జా మాట్లాడుతూ.... యువత వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సహాయార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వ్యాధి గ్రస్థులకు ఒకనెలలో కనీసం రెండు సార్లు రక్తం ఎక్కించాల్సి వస్తుందని, జీవితాంతం ఎక్కించాల్సిన పరిస్థితి ఉందని, శరీరానికి అవసరమైనంత హీమోగ్లోబిన్ ఉత్పత్తి కాదని ఒకవేళ ఉత్పత్తి అయిన ఎక్కువ కాలం నిలువ ఉండదని పేర్కొన్నారు. ఈ బాధితులకు ప్రభుత్వం నుంచి సహాయం అందించే విధంగా చూడాలని కోరారు. అనంతరం శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏడుకొండలు, ఎంపిటిసి గుండు శ్రీను, గంగరాజు, బిక్షం, క్రాంతి కుమార్, వీరబాబు, మురళి కృష్ణ, వీరేశలింగం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సీఎం కేసీఆర్



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** అసాధ్యని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనంతారం క్రాస్‌రోడ్డు వద్ద గల మైనతేయా రెస్టారెంట్ వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి క్షణం ప్రజల గురించి పరితపించే ప్రజాభిమాని ముఖ్యమంత్రి కేసీఆర్‌ని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు పొదిలా నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, కొండ జానకిరాములు, గోవిందరావు, ఆవుల అంజయ్య, కిర్తి వెంకట్‌రావు, మీసాల లచ్చయ్య, ఒగ్గు గోపి, మిర్యాల సతీష్, అమృతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





**చింతపల్లి ఫిబ్రవరి 17(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలకేంద్రంతో పాటు గొడుకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వర నగర్(మాల్)లో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారంకేక్ కోసి శుభా కాంక్షలు తెలుపుకున్నారు. ఈ మేరకు నల్గొండ పట్టణంలో విద్యుత్తు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, నల్గొండ, దేవరకొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్‌లను కలిసిజన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, బాదేపల్లిపులిరాజ్ గౌడ్, కొండూరి శ్రీనివాస్, గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహ, కాశగోని యాదయ్య, ఉడుతలఅక్రం యాదవ్, చింతకుంట్ల విజయ్, మల్లోజు గోపి, మామిడి పరమేష్, వేణు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాద యాత్రలో పాల్గొన్న బాలునాయక్



**చింతపల్లి ఫిబ్రవరి 17(మనం న్యూస్):** టీపీసీసీ అధ్యక్షుడు, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి హత్‌సే–హత్ జోడో పాదయాత్ర స్టేషన్‌ఘణపూర్ వరకు చేరుకున్న తరుణంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ పాద యాత్రలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, చింతపల్లి మండల ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్దన్, ఎండి.ఖలీల్, గుండ్లపల్లి నరసింహా రెడ్డి, ముడిగ మల్లేష్, ఎండి.రషీద్, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీ, పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





**హుజూర్‌గనర్,ఫిబ్రవరి17,మనంన్యూస్:** స్వరాష్ట్ర సాధనకు పాటుపడి అహర్నిశలు బంగారు తెలంగాణ కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 10వ వార్డులోని కనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటిన అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి.... మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, పట్టణ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరామిరెడ్డి, కౌన్సిలర్స్ గుండా ఫణికుమారిరామిరెడ్డి, కొమ్ము శ్రీను, కేఎల్ఎన్‌రావు, జక్కుల శంభయ్య, రాంగోపి, సౌజన్యధనుంజయ, మంగమ్మవీరారెడ్డి, నాయకులు మీసాల కిరణ్, మధు, సాయిరాం, బుచ్చయ్య, భాస్కర్, చంటి పాల్గొన్నారు.

**బూరుగడ్డలో....**

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కోదాడ మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరిషాలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో భారతప్రధాన మంత్రిగా పదవి చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇండియన్ మొబైల్ షాపు ప్రారంభం

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి17,మనంన్యూస్:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఎదురుగా శుక్రవారం నూతనంగా ఇండియన్ మొబైల్ షాపును పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... లాభార్జనే ధ్యేయంగా కాకుండా వినియోగదారుల మన్నలు పొందుతూ వ్యాపార లాభాదేవిలు నిర్వహించి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధి కుక్కడపు బాలకృష్ణ, కోర్టు సూపరెండెంట్ పానుగోత్ సైదానాయక్, షాపు యాజమాని కామళ్ళ కిరణ్, జంగం నాగరాజు, సలీం, శ్రీకాంత్, వినియోగదారులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి17,మనంన్యూస్:** పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, విద్యా శాఖ అధికారులుగా బాధ్యతలు నిర్వహించి వారి ప్రావిన్యతను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల వృత్తి పట్ల గౌవరం పెంపొందించే విధంగా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించామని విద్యార్థులు చాలా చక్కగా వారి ప్రతిభను చాటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్; వసంతరావు, అన్వేష్, శేషగిరి, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, అశోక్‌కుమార్; నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్, శేఖర్, మున్నిసాబేగం, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు ముస్తాబైన శివాలయాలు

**హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు, మనంన్యూస్:** నేడు జరగనున్న మహాశివరాత్రి పండుగ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని శివాలయాలు విద్యుత్ దీపాల వెలుగులో ముస్తాబవుతున్నాయి. పట్టణంలోని శ్రీ పార్వతీ భీమలింగేశ్వరస్వామి దేవాలయాన్ని విద్యుత్ ధీపాలతో అలంకరించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. పండుగరోజు దేవాలయంలో అభిషేకాలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, రాత్రి స్వామివారికి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో హజరై స్వామివారి కపకు పాత్రులు కాగలరని కోరారు.

మేళ్లచెర్వులో... మండల కేంద్రంలోని వేంచేసియున్న శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవాలయాన్ని శుక్రవారం విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవమూర్తులకు వేధపండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షదారణ, అంకురార్పణ, ద్వజరోహనం, వీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్త త ఏర్పాట్లు





చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి, ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. సూర్యపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కోదాడ డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, హుజూర్‌నగర్, కోదాడ సీఐలు మేళ్ళచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఫిబ్రవరి17(మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు ముగ్గల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, పులికొండ ఎంపీటీసీ పలుసం రమేష్, మండల ప్రధానకార్యదర్శి మావిల రత్నయ్య, ఐటిపాముల రవీంద్ర, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, నాయకులు సత్యనారాయణ, చెరుకు శివయ్య, కొండూరు వెంకటేశం, శ్రీరాముల నాగరాజు, పలుసం రాజు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల, ఎస్సీసెల్ అధ్యక్షులు శాంతికుమార్, బీసిసెల్ అధ్యక్షులు ప్రభాకర్, స్వామి, రమేష్, లక్ష్మయ్య, మాద శంకర్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.



## ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పాల శ్రీహరి మృతి



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి17, మనం న్యూస్:** హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం మాజీ అధ్యక్షులు ఉప్పాల శ్రీహరి శుక్రవారం రోడ్డు ప్రమాధంలో మృతి చెందారు. శ్రీ హరి తన స్కూటిపై పెట్రోల్ బంక్‌కు వెళ్ళుతుండగా వేగంతో వస్తున్న లారి ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందారు. అంబులెన్స్ ద్వారా స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసు కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**శ్రీహరి మృతి పట్ల పలువురు సంతాపం....**

వ్యాపారవేత్త ఉప్పాల శ్రీహరి మృతి పట్ల పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సంతాపం తెలిపారు



## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి, ఫిబ్రవరి17,మనంన్యూస్:** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రధాని సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బడుగు, బలహీనవర్గాలకు ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శక్తివంతమైన పాలన అందిస్తున్న కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతుడన్నారు. సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం అత్యంత సంతోషకరమైన రోజుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, గంధం కృష్ణ, లాజర్, రామకృష్ణ, నారాయణ, రామిరెడ్డి, నగేష్, వెంకట్‌రెడ్డి, వీరయ్య, అమరయ్య, హుస్సేన్, సైదులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీపురం గ్రామంలో....**

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసుమశ్రీనివాస్‌రెడ్డి, అచ్చయ్య, ఉపసర్పంచ్ జానకిరాములు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యే బిజీ బిజీ

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 17(మనం న్యూస్) :** యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయపల్లి శక్తి కేంద్రం పరిధిలోని ప్రజా గోసా-బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ శక్తి కేంద్ర ఇంచార్జీ గుంటిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు విచ్చేసి మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే రెండు పర్యాయాలు గెలిచిన ఈ ప్రాంతంలో కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. ఆమె పనితీరుకు ఇదే నిదర్శనమని, గత సంవత్సరం వాగులో ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకున్న కనికరంలేదని, గంజి మెతుకులకు కరువు ఉండే స్థాయి నుండి బెంజికారులో తిరుగుతూ ప్రజలను పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఒక కంపెనీలో పనిచేసే స్థాయి నుండి ఈ రోజు కోట్ల రూపాయలకు ఎదిగి చుట్టూ భూదందాలు చేస్తూ ప్రజలను మరచిపోయారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు, వసతులు కల్పించడంలో విఫలమైనందుకు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 125బూత్ అధ్యక్షులు నల్ల పోశెట్టి, 126వ బూత్ అధ్యక్షులు భోగ గిరీష్, 128వ బూత్ అధ్యక్షులు కంఠం పాండు, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్,






జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, యువమోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి కంఠం ప్రశాంత్, మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉదిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జాబ్ మేలా

**భువనగిరి, ఫిబ్రవరి 17(మనం న్యూస్):** ఉదిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో 45రోజులు కంప్యూటర్, రిటైల్స్ సేల్స్, లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, జాబ్స్ స్పెసిఫిక్ స్కిల్స్ లలో ఉచిత శిక్షణ పొందిన యువతులకు హైదరాబాద్ లోని మాదాపూర్‌లోని ఇన్ ఆర్బిట్ మాల్‌లో శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి 14వేల రూపాయల జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఉదిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సెంటర్ మేనేజర్ బుషపాక రామకృష్ణ తెలిపారు. అలాగే ఇంటర్ మరియు ఆపైన చదివిన అర్హత గల యువతి యువకులు ఉద్యోగాలు కావాలంటే ఉదిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌ను సంప్రదించాలని సంస్థ డైరెక్టర్ పాశం అలివేలు జనార్ధన్ తెలిపారు. కార్యాలయం భువనగిరి కొత్త బస్టాండ్. సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్లు :7013210945, 7702685860.








# సీఎం కేసిఆర్ జన్మదినం సంధర్భంగా యాదాద్రి ఆలయంలో విప్ ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి17(మనం న్యూస్):** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విప్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో సీఎం కేసిఆర్ పుట్టినరోజు సంధర్భంగా లక్ష్మీ నరసింహస్వామికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఉండాలని సుదర్శన మహాయాగాన్ని చేయించడం జరిగింది. అనంతరం కొండ కింద ఉన్న ప్రధాన గోపురం వద్ద కార్యకర్తల జనసందోహం మధ్య భారీ కేక్‌ను కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు పెలిమేలి శ్రీధర్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ముక్కెర్ల సతీష్‌యాదవ్, పార్టీ జనరల్ సెక్రెటరీ పాపట్ల నరహరి,



మిట్ట వెంకటయ్య, నరేష్, కరుణాకర్, బాబురావు, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి17(మనం న్యూస్):** మండలంలోని రాఘవాపురం గ్రామంలో నిరుపేద కుటుంబమైన ఆంబోజు మహేష్ తండ్రి ఆంబోజు సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతిచెందారు. వీరి కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో 5వేల రూపాయల ఆర్ధిక సహాయం శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు ఏనుగు పూర్ణయ్య, ఉపాధ్యక్షులు చిలుముల నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు ఎరుకల వాసుదేవ్, కాటం రామాంజనేయులు, కోశాధికారి ఎరుకల శ్రీధర్‌గౌడ్, నోముల రాజు, చక్రవాణి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**భువనగిరి, ఫిబ్రవరి17(మనం న్యూస్):** తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదినం సంధర్భంగా భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ మండలశాఖ, పట్టణశాఖ అధ్యక్షులు జనగాం పాండు, ఏవి కిరణ్‌ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, జడ్పీ వైస్‌చైర్మన్ బికు నాయక్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సుబ్బారు




బీరు మల్లయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగారం అంజయ్య, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, పెంట నరసింహ, అతికం లక్ష్మీనారాయణగౌడ్, అబ్బగాని వెంకట్‌గౌడ్, నరాల

# ఆత్మకూర్(ఎం)లో సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి17(మనం న్యూస్):** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్ అధ్యక్షతన సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులంతా పండుగ వాతావరణంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత, గ్రంధాలయ డైరెక్టర్ మేడి రాంనర్సయ్య, రైతుబంధు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం



అధ్యక్షులు లగ్గాని రమేష్‌గౌడ్, మండల రైతు కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, జిల్లా నాయకులు కాంబోజు భానుప్రకాశ్, బూడిద శేఖర్, సోలిపురం అరుణ ఉపేందర్‌రెడ్డి, తవిటి వెంకటేశ్వర్లు, బెజ్జరబోయిన మహేష్, గట్టు శంకర్, కోరె వెంకన్న, నాతి రాజు, కోరె బీరప్ప, రంగ సత్యనారాయణ, మాద సత్తయ్య, మజ్జిగ రాంబాబు, సగ్గు కరుణాకర్, కోరె కనకయ్య, నవీన్, పాల్గొన్నారు.

## దేశ ప్రజల అభిమానాన్ని...

**(మొదటి పేజీ తరువాయి)**

కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలయంలో వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణి చేశారు. అదేవిధంగా అన్ని వసతులతో కూడిన నూతన అంబూలెన్స్‌ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. అనంతరం 70 కేజీల కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు శుభకాంక్షలు తెలిపారు

## గంజాయి పట్టివేత

**(మొదటి పేజీ తరువాయి)**

పెద్దవూర వద్ద పట్టుకుని, 142 గంజాయి పాకెట్లతో పాటు ఒక కారు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుని వివరాలు**

పేరు శక్తితనిగైరాజ (తండ్రి) సేతురాం వయస్సు 43సం వృత్తి బిజినెస్ గ్రామం శక్తి ఇల్లామ్,పెరియార్ నగర్, తమిళనాడు రాష్ట్రం.

ఈ కేసును ఛేదించిన మిర్యాలగూడ డి.యస్.పి వెంకటగిరి గారి ఆద్వర్యంలో ఇన్స్పెక్టర్ సి.ఐ నాగరాజు పెద్దవూర పోలీస్ స్టేషన్ ఎస్ఐ పరమేష్, హెచ్సి కె.శంకర్బాబు. పిసి కిషన్, హెచ్జి మట్టయ్య, అభినందించారు.

## 12వ శతాబ్ధం నుండి...

**(మొదటి పేజీ తరువాయి)**

వాద్యకాండ్రుల వివరాలు చెక్కబడి ఉన్నాయి. ఢీల్లీ సుల్తానుల పాలనలో ఉన్న సమయంలో ఔరంగ జేబు హిందు దేవాలయాలపై చేసిన దాడులలో శిల్ప సౌందర్యం పాక్షికంగా దెబ్బతిన్నది. ఈ దేవాలయ నిర్మాణం క్రీస్తుశకం 1195లో త్రికూటాలయం, క్రీస్తు శకం 1202లో శ్రీ పార్వతి మహదేవ నామేశ్వర స్వామి, క్రీస్తుశకం 1208లో బేతిరెడ్డి ఆయన భార్య ఎరకసానమ్మ పేరుమీద ఎరుకేశ్వర ఆలయాలను నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇంతటి ఘనమైన చరిత్ర కలిగిన పిల్లల మర్రి శివాలయాలు మహాశివరాత్రిని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.